భూమిపూజ 2-5-2016



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

www.ntnews.com /ntdailyonline

తొలి దశ ప్రారంభం 21-06-2019



శనివారం SATURDAY 21.6.2025 | సంపుటి (Volume): 15 సంచిక (Issue): 16 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 4 Pages: 4


ప్రత్యేక అనుబంధం







శ్రీ కాళేశ్వర పాదమున్ దడిపి లక్ష్మీభారతీ పార్వతీ
ప్రాకట్యంపు బరాజులన్ గదలి, ఎల్లంపల్లి మేడారపున్
వాక ల్దాకుచు పొంగి, రామడుగు పంపాజున్ కళన్నింపి, వా
ణీ కారుణ్యము వోలె పారి, మరి మానేరున్ భళీ చేరి, బ
ల్వీకన్ మల్లన సాగరమ్ము గనుచున్ శ్రీ కొండ పోచమ్మ గొ
ప్పా కొప్పంది, సుచంద్ర శేఖర ధరా పర్వము గల్పించె, గో
దా కూలంకష పెక్కుభంగులు ప్రభుత్వ శ్రీల అభ్యున్నతుల్

-డాక్టర్ జీఎం రామశర్మ (శతావధాని)

# తెలంగాణ గంగావతరణం

నేడే కాళేశ్వరం 6వ వార్షికోత్సవం

## మూడున్నరేండ్ల వ్యవధిలోనే సాకారమైన ఇంజినీరింగ్ అద్భుతం

## కాళేశ్వరంతో రాష్ట్ర సాగు చిత్రం మార్చిన జలప్రదాత కేసీఆర్

## పల్లె పల్లెకూ జలసత్వాలు.. ప్రతి చేనుకూ పారిన సంక్షేమ ధారలు

ఒక సంకల్పం.. ఒక పూనిక.. ఒక తాత్వికత.. అన్నీ కలగలిస్తే అది కాళేశ్వరం. ఒక ఆర్తి, ఒక ఆశ, ఒక స్వప్నం.. అనే వాటికి రూప మొస్తే అది కాళేశ్వరం. నీటికోసం తండ్లాడిన తెలంగాణకు, ఆ నీరు లేక పేదరికంలో మగ్గిన తెలంగాణకు.. కేసీఆర్ అనే రూపంలో కాలమిచ్చిన పరిష్కారం కాళేశ్వరం అనే గంగావతరణం! తెలంగాణ అడుగడుగూ తడిమి చూసిన నేత, తపన ఉన్న నేత కేసీఆర్. సమస్య ఏమిటో విరుగుడు ఏమిటో తెలిసిన నేత కేసీఆర్. ఆయన జరిపిన అనేక గంటల మేధో యజ్ఞంనుంచి ఆవిర్భవించిన అమృతభాండం కాళేశ్వరం!

కేసీఆర్ అపరభగీరథుడై తలపెట్టిన ఈ తపస్సుకు ఎన్ని ఆటంకాలు? ఎన్ని నీలాపనిందలు? ఎన్ని కుట్రలు? రైతులను రెచ్చగొట్టారు! ఆందోళనలు చేయించారు! చచ్చిన వారి పేర్లతో కేసులు వేయించారు! కోర్టుల చుట్టూ తిప్పించారు! కేంద్ర సంస్థలపై ఒత్తిడి తెచ్చారు! సంకల్పం గొప్పదైతే తలపెట్టిన కార్యానికి విఘ్నం ఉండదు. అదే కాళేశ్వరం విషయంలో నిజమైంది. ప్రాజెక్టులంటే దశాబ్దాల కాలహరణం అనే అనుభవం ఉన్నచోట.. ఆగమేఘాల మీద ప్రాజెక్టు పనులన్నీ పూర్తి చేసుకోగా లిఫ్టులనుంచి గోదావరి నీరు ఎగజిమ్మిన సుందర, సుజల స్వప్నాన్ని తెలంగాణ కండ్లనిండా.. కరువుతీరా వీక్షించింది. నెర్రెలు వారిన భూములు హరిత వనాలుగా మారిపోతున్న అద్భుతం అనుభవంలోకి వచ్చింది. జిల్లా తర్వాత జిల్లా.. రిజర్వాయర్ తర్వాత రిజర్వాయర్.. ఒక్కొక్కటీ నిండుతూ ఉంటే ; ఎగిసిపడే గోదావరి జలహోరులో రైతాంగం బంగారు భవితను చూసుకుంది.

70 ఏండ్లపాటు రైతును రాచిరంపాన పెట్టిన వాళ్లు, ఇండ్ల తలుపులు పీక్కు పోయిన వాళ్లు, పురుగుల మందుల బలవన్మరణాల పాలు చేసిన వాళ్లు..దశాబ్దాల పాటు ప్రాజెక్టులు పూర్తి చేయలేని వాళ్లు.. కండ్లముందే ఆగమేఘాల మీద కాళేశ్వరం కడితే హర్షిస్తారా? భరిస్తారా? ఒక్కో లిఫ్టు నుంచి నీళ్లు ఎగజిమ్ముతుంటే గుండెలు జారిపోయి, తమకిక భవిష్యత్తు ఉండదని వెయ్యి గొంతుకలేసుకొని, లక్ష అబద్ధాలు కల్పించి విషప్రచారాలు చేశారు. నీలాపనిందలు వేశారు. ఇంజినీరింగ్ తప్పిదమన్నారు. కమీషన్లు అన్నారు. ఖర్చు పెరిగిందన్నారు. ప్రాజెక్టు వృథా అన్నారు. ఎన్ని కుట్రలు చేయాలో అన్నీ చేశారు. కానీ కాలం.. అన్నింటికీ సమాధానం చెప్తుంది. అడ్డంకులన్నీ తాత్కాలికమే. ఆకాశంలో కమ్ముకున్న మబ్బులు చెదిరిపోయినట్టు విషప్రచారాలన్నీ పటాపంచలై కాలపరీక్షలో కాళేశ్వరం గెలిచి నిలుస్తుంది. తెలంగాణ జీవధారగా శాశ్వతంగా నిలిచి ఉంటుంది. ఎందుకంటే.. కేసీఆర్ సంకల్పంలో ఆ బలం ఉంది! తెలంగాణ జాతకంలో ఆ యోగం ఉంది!!

**నేటితో కాళేశ్వర జలభాండానికి ఆరేండ్లు పూర్తి. తెలంగాణ జనావళికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.**

### కాళేశ్వరం ఓ అద్భుతం

సమయంతో పోటీపడి నిర్మాణం.. నదినే ఎత్తిపోసిన జలయజ్ఞం.. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం.. 'లిఫ్టింగ్ ఏ రివర్'

- డిస్కవరీ చానల్ (5.06.2021)

కాళేశ్వరం ఓ అద్భుత ఇంజినీరింగ్ సాహసం. అమెరికాలోని కొలరాడో ఎత్తిపోతల ప్రాజెక్టు, ఈజిప్టు గ్రేట్ మ్యాన్‌మేడ్ రివర్ ప్రాజెక్టులను తలదన్నేలా దీన్ని నిర్మించారు

–గ్రోక్ (06.06.2025)

మా గైడ్‌లైన్స్‌కు అనుగుణంగా ప్రాజెక్టు పనులకు నిధులను సమర్థవంతంగా ఖర్చు చేసిన కాళేశ్వరం కార్పొరేషన్‌కు 'ఏ' గ్రేడ్.

- రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (10.01.2022)

ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కాళేశ్వరాన్ని తెలంగాణలో నిర్మించారు. దీనివల్ల కొన్ని వేల ఎకరాల్లో సాగు జరుగుతున్నది. వరి సాగులో తెలంగాణ ఎంతో పురోభివృద్ధి సాధించింది.

- సుప్రీంకోర్టు (21.05.2025)



కాళేశ్వరం ప్రాజెక్టుతో వరి సాగు పెరిగిపోవడంతో పంట సాగును ఆపేయాలని ప్రభుత్వమే రైతులపై ఒత్తిడి తీసుకొచ్చే పరిస్థితి వచ్చింది. ఇది ఓ రికార్డు.

- సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సతీశ్‌చంద్ర శర్మ (09.10.2021)

కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రైతుల్లో కొత్త ఆశలను రేకెత్తించింది. కరువు నేలలను సస్యశ్యామలం చేసింది.

- బీబీసీ 25.03.2020)


ఇంజినీరింగ్ కౌశలానికి కాళేశ్వరం నిర్మాణం ఓ శాశ్వత చిహ్నం.

- అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజినీర్స్ (23.05.2023)

## నేను మీ కాళేశ్వర గోదావరిని..

త్రిగుళ్ల నాగరాజు

నేను మీ జల తరంగిణిని! కాళేశ్వర గంగని!! దశాబ్దాలపాటు తెలంగాణ కన్నీళ్లను కలుపుకొని కడలి కౌగిట కరిగిపోయిన మీ తల్లి గోదావరిని! నా ముద్దుబిడ్డ, మన తెలంగాణ సాధకుడు కేసీఆర్.. నా దిశను దిద్దిన సందర్భం వచ్చినప్పుడు నేనెంత సంబురపడ్డానో తెలుసా! అదే మీ దశను మార్చేస్తుందని ఆయన కొబ్బరికాయ కొట్టినప్పుడే గోదారంత పొంగిపోయాను.




నా ప్రస్థానం గురించి కేసీఆర్‌కు బాగా తెలుసు. ఎక్కడ ఈ రాష్ట్రంలోకి ప్రవేశిస్తానో బాగా తెలుసు. ఇక్కడికి వచ్చే సరికి నేనెంత చిక్కిపోతానో కూడా నాకన్నా కేసీఆర్‌కే బాగా ఎరుక. తెలంగాణలో ఏ మూల పడిన చినుకు ఏ డొంకలోకి దొర్లుతుందో ఈ ఉద్యమకారుడికి తెలిసినంతగా ఎవరికీ తెలియదేమో! ఏ కాల్వ ఎంత ప్రవాహంతో నన్ను చేరుకుంటుందో లెక్కలు కూడా ఆయన మునివేళ్లమీద ఉంటాయి. అసెంబ్లీలో మీరూ చూశారుగా! మహారాష్ట్రలో ఎన్నేసి డ్యాములు నిర్మించారో, మీ వాటాగా నేను మోసుకొచ్చే నీళ్లు ఎన్ని గల్లంతవుతున్నాయో 'పవర్'పుల్‌గా చెప్పాడు!

తెలంగాణ అంటే నాకెంతో ఇష్టం. ఇక్కడ కాసేపు ఉండి.. మీ పొలాలను ముద్దాడుదామంటే.. నాకు నిలువ నీడెక్కడిది? అరవై ఏండ్లు సమైక్యపాలనలో మగ్గిన మీ దాహార్తి తీర్చాలని తల్లిగా ఎంత తల్లడిల్లేదాన్నో! అప్పటి పాలకులు నన్ను కిందికి తరిమారే తప్ప.. నా ప్రవాహానికి అడ్డుకట్ట వేయలేకపోయారు. ఈ ప్రాంతానికే చెందిన నేతలు ఈ దారుణాన్ని చూస్తూ ఉండిపోయారే కానీ... నా మనసెరిగి మసులుకోలేదు. వారికేం తెలుసు ఈ తల్లి బాధ. మీ కడగండ్లు బాపడానికి ప్రవాహంతో వెల్లువెత్తి వచ్చేదాన్ని. ప్రమాద హెచ్చరికలు జారీచేసి చేతులు దులుపుకొనేవారు. అంతేకానీ,


3వ పేజీలో